నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
సోమవారం 17 ఫిబ్రవరి 2025 పేజీలు 8




## కందుకూరు మున్సిపాలిటీకి రూ.50 కోట్ల నిధులు

**గర్భకండ్రిక భూముల పరిష్కారానికి జీవో విడుదలపై హర్షం**

**సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి**

కందుకూరు, మేజర్‌న్యూస్: స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటన విజయవంతం చేసిన కందుకూరు నియోజకవర్గం ప్రజలకు అధికారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలపై గత ప్రభుత్వం చెత్త పన్ను వేయగా కూటమి ప్రభుత్వం వచ్చాక పన్ను రద్దుచేసి చెత్త నుండి సంపద సృష్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. కందుకూరు పట్టణంలో గత ప్రభుత్వంలో డంపింగ్ యార్డ్‌లో 26,000 టన్నుల చెత్తను వదిలివెళ్లారని, అది తక్కువ కాలంలో చెత్తను ఆ ప్రాంతంలో తీసివేసి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. కందుకూరు పురపాలక సంఘంలో మౌలిక వసతుల కల్పనకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో కందుకూరు విచ్చేసిన ముఖ్యమంత్రి 50 కోట్ల నిధులు విడుదల చేశారని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఎన్నో దశాబ్దాల నుంచి సమస్యగా ఉన్న గర్భకండ్రిక భూముల పరిష్కారానికి జీవో విడుదల చేసి శాశ్వత పరిష్కారం చూపిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకు కందుకూరు నియోజకవర్గం ప్రజల తరపున తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర పార్టీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# జిల్లాలో జిబిఎస్ కలకలం

- గులియన్ బారే సిండ్రోమ్ వ్యాధితో మహిళ మృతి
- రెండ్రోజుల క్రితం తీవ్రమైన జ్వరంతో ఆసుపత్రికి వెళ్లిన కమలమ్మ
- జిబిఎస్ వ్యాధి సోకినట్లు వైద్యులు నిర్ధారణ
- గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- ఉలిక్కిపడ్డ అలసందలపల్లె, జిల్లా యంత్రాంగం అలర్ట్
- కలెక్టర్ ఆదేశాలతో అలసందలపల్లెలో వైద్యపరీక్షలు, పారిశుద్ధ్య పనులు
- జిబిఎస్ వ్యాధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ప్రజలు భయపడొద్దు ధైర్యంగా ఉండాలి: మంత్రి డాక్టర్ స్వామి



ఒంగోలు, కోమరోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో జిబిఎస్ (గులియన్ బారే సిండ్రోమ్) మరణం జిల్లావాసులను కలవర పరిచింది. 50 ఏళ్లు కల్గిన మహిళ వ్యాధి లక్షణాలతో మృతి చెందడంతో జిల్లా యంత్రాంగం అలర్ట్ అయ్యింది. మృతురాలి స్వగ్రామం గిద్దలూరు నియోజకవర్గంలోని కోమరోలు మండలం దద్దవాడ గ్రామ పంచాయతీ పరిధిలోని అలసందలపల్లె గ్రామం ఉలిక్కిపడింది. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదు, ధైర్యంగా ఉండాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి సూచించారు.

వివరాల్లోకి వెళితే.... గిద్దలూరు నియోజకవర్గం కోమరోలు మండల పరిధిలోని దద్దవాడ గ్రామపంచాయతీ అలసందలపల్లె గ్రామానికి చెందిన మహిళ బైళ్ళ కమలమ్మ (50) గులియన్ భారీ సిన్రోమ్ వ్యాధి సోకి మృతి చెందింది. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. గత రెండు రోజుల నుంచి తీవ్రమైన జ్వరంతో కాళ్లు చచ్చుబడి ఆసుపత్రికి వెళ్లినట్లు సమాచారం. ఈ క్రమంలో గులియన్ బారే సింద్రోమ్ వ్యాధి సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం

మిగతా 3లో

## ప్రజలు ధైర్యంగా ఉండాలి: మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి



ప్రజలు ధైర్యంగా ఉండాలి, జిబిఎస్ వ్యాధి పట్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలశ్రీబాల వీరాంజనేయస్వామి సూచించారు. ప్రకాశం జిల్లాలో జిబిఎస్ తొలి మరణంపై విచారం వ్యక్తం చేశారు. జిబిఎస్ వ్యాధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ప్రజలు ధైర్యం చెప్పాలి, మెరుగైన వైద్య సేవలు అందించాలి, వ్యాధి లక్షణాలను గుర్తించాలని సూచించారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు. ప్రజలు కూడా అపోహలను నమ్మవద్దని మంత్రి స్వామి సూచించారు. జిబిఎస్ వ్యాధి నియంత్రణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## నకిలీ గ్రూపులతో కోట్లలో రుణం


**బకాయిలు చెల్లించాలని మహిళలకు బ్యాంకు నోటీసులు**

**ఒక్కో పేరుమీద రూ.2 లక్షలు రుణం తీసుకున్న వైనం**

**రూ.10 వేలు మాత్రమే ఇచ్చారంటూ లబోదిబోమంటున్న మహిళలు**

**విచారణ జరపాలంటున్న మహిళా సంఘాలు, రాజకీయ నేతలు**

బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళలకు ఆర్థిక స్వావలంబనతో పాటు వారి కాళ్లపై వారు నిలబడి వారి కుటుంబానికి అండగా నిలవాలని సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వడ్డీకి రుణాలు అందించడంతోపాటు, వడ్డీ రాయితీని అందిస్తూ పలు పథకాలను ప్రవేశపెడుతున్నాయి. బాపట్ల పట్టణంలోని మెప్మా అధికారులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను తమ అవినీతి చేతివాటంతో స్వప్రయోజనాలకు వినియోగించుకునేలా మార్చుకుంటూ కోట్లు కొల్లగొట్టారు. పట్టణంలోని మెప్మా పరిధిలో



సుమారు 2000 మహిళా పొదుపు సంఘాలు వివిధ బ్యాంకుల ద్వారా కోట్లాది రూపాయల రుణాలు తీసుకొని వివిధ ఉపాధి మార్గాల్లో పెట్టుబడులు పెట్టి వ్యాపారం చేస్తూ వాయిదాలు బ్యాంకులకు తిరిగి చెల్లిస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన రుణాలను రద్దు చేస్తారని ప్రచారం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకున్న మెప్మా విభాగం అధికారులు కొందరు రిసోర్స్ పర్సన్స్‌తో కలిసి, పట్టణంలోని వ్యవసాయ కళాశాలకు అనుబంధంగా ఉన్న యూనియన్ బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై కోట్లు కొల్లగొట్టారు. స్థానికంగా ఉన్న వ్యక్తి పదవీ విరమణకు దగ్గరగా ఉన్న సమయంలో బాపట్ల వ్యవసాయ కళాశాలకు

మిగతా 3లో

## డాక్టర్ కవితకు అరుదైన పురస్కారం

**టైమ్స్ నెట్‌వర్క్ ఇండియా హెల్త్‌కేర్ అవార్డుకు ఎంపిక**

**అందజేసిన కేంద్రమంత్రి కింజరాపు రామమోహన్‌నాయుడు**

సూర్యప్రతినిధి, ఒంగోలు






గుంటూరు జిజిహెచ్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ముక్కు కవిత అరుదైన పురస్కారం అందుకున్నారు. టైమ్స్ నెట్‌వర్క్ ఇండియా హెల్త్‌కేర్ అవార్డ్స్ 2025 ఆరోగ్య సంరక్షణ రంగంలో గణనీయమైన కృషి చేసినందుకు మార్గదర్శకులను గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆదివారం వైజాగ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును రూపొందించడంలో మెరుగైన పాత్ర వహించి గణనీయమైన కృషి చేసినందుకు డాక్టర్ ముక్కు కవిత కేంద్ర మంత్రి కింజరాపు రామమోహన్ నాయుడు చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారులు, వైద్యులు అభినందనలు తెలియజేశారు.

## విజయవంతంగా ముగిసిన బాలోత్సవం

**అతిథులుగా ఎమ్మెల్యే దామచర్ల, ఎస్పీ ఏఆర్ దామోదర్ హాజరు**

**ఆకట్టుకున్న సైన్స్ వైజ్ఞానిక, అలరించిన కళా ప్రదర్శనలు**

8లో...

## గ్రామసిరి కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నంది రాజుతోట గ్రామసిరి టి ఐ ఎస్ జి ఓ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస శాస్త్రి, టీ ఐ సిబ్బంది. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో గ్రామ సిరి పి ఎం ఏ శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎం అనిత, హేమలత, మస్తాన్, బి అని త, కిరణ్, సుబ్బమ్మ, సుష్మ, ఓ ఆర్ డబుల్ ఎస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించండి: గోగన



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం బలపరిచిన ఉమ్మడి గుంటూరు- కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను జిల్లాల్లో గ్రాడ్యు యేట్ ఉత్తీర్ణులైన దివ్యాంగులు మొదటి ప్రాధాన్యత ఓటుతో అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు బాపట్ల జిల్లా దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు వీల్ చైర్లు, ర్యాంపు సౌకర్యాలు కల్పించాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## రైతులు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి: ఏవో లక్ష్మీ ప్రసన్న



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్:మండల పరిధిలోని ప్రతి రైతు వారి వారి భూములకు చెందిన పాస్ పుస్తకాలపై విశిష్ట సంఖ్యను నమోదు చేయించుకోవాలని భట్టిప్రోలు మండల వ్యవసాయ ధికారి కే లక్ష్మీ ప్రసన్న తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలకు మరియు ఏ ఇతర రకమైన సబ్సిడీలు,పంట నష్టం,రాయితీ వస్తువులు ఇలాంటి వాటి అన్నిటికి ఈ యొక్క రైతు విశిష్ట సంఖ్య ఉప యోగపడుతుందన్నారు. సొంత పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతు భరోసా, పిఎం కిసాన్ అందే రైతులు ముఖ్యంగా చేపించుకోవాల్సిందిగా తెలియజేయు చున్నామన్నారు. రైతు సేవ కేంద్రానికి వచ్చేటప్పుడు రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్,ఆధార్ కు లింకు అయిన ఫోన్, పొలం పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని రావాలసినదిగా ఆమె తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేయాలి: ఎంఆర్‌కె మూర్తి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అందరం కలిసికట్టుగా పనిచేసే అత్యంత మెజార్టీతో గెలిపించుకోవాలని నీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కే మూర్తి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆదివారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, రేపల్లె జనసేన సమన్వయకర్త మత్తి భాస్కరరావు,చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, ఉయ్యూరు శివ కృష్ణ, పి శ్రీనివాస్ రెడ్డి, ఈ ఊరి దుర్గాప్రసాద్, బోలగాని సుబ్బారావు, రావూరి అప్పయ్య, సొంటి కోటయ్య, పి సుబ్బారామయ్య, గాదే సాంబశివరావు, మండవ తాతాజీ, విస్సం శెట్టి శ్రీనివాసరావు, చెల్లు రవి, వై రవి కిరణ్, పెద్దపల్లి లీలా కృష్ణ, నాగుల రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, తాత సీతయ్య, పి వెంకటేశ్వర్లు, దూల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి విజయానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈనెల 27వ తేదీ జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి అందరి గ్రాడ్యుటర్స్ మరియు అనుబంధ సంస్థ నాయకులు రాజేంద్ర ప్రసాద్ గెలుపుకు కృషి చేయాలి అని మాజీ రాజ్యసభ సభ్యులు మరియు టిడిపి నాయకులు మోపిదేవి వెంకట రమణారావు తెలియజేశారు. సందర్భంగా ఆదివారం మోపిదేవి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుపరిచితుడు, అపారమైనటువంటి రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు అందరికీ అందుబాటులో ఉండే మంచి నాయకుడు మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి అందరూ భాగస్వామి విజయానికి శ్రమించాలని మోపిదేవి కాంక్షించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రసాదం వాసుదేవ, మరక శ్రీనివాసరావు, మండల వైస్ ప్రెసిడెంట్ ఉన్నవవెం కటేశ్వర్రావు(చంటి), ఎంపిటీసీ నాజర్ ఖాన్, పంచాయితీ ఉప సర్పంచ్ మార్కండేయులు, నాయుడు వెంకటేశ్వర రావు, కన్నా భూ శంకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని చిత్రపటానికి నివాళులర్పించిన మోపిదేవి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం శివారు గోకర్ణమఠం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావి సుందరా రెడ్డి ఈనెల 10వ తేదీ మృతి చెందాడు మాజీ రాజ్యసభ సభ్యులు మరియు టిడిపి నాయకులు మోపిదేవి వెంకటరమణారావు ఆదివారం గోకర్ణ మఠం గ్రామాని వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా మోపిదేవిమాట్లాడుతూ మంచికి మారుపేరు సహనశీలి, పెద్దరికం మూర్తి భావించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వు పలకరింపుతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొంది మాకు ఆదర్శంగా నిలిచిన మిత్రుడు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రసాదం వాసుదేవ, మరక శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఉన్నవ వెంకటేశ్వర్లు (చంటి), ఎంపిటీసీ నాజర్ ఖాన్, పంచాయతీ ఉప సర్పంచ్ మార్కండేయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కళలకు కాణాచి అద్దంకి సీమ: విద్యుత్తు ఈఈ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి సీమ కళలకు కాణాచి అని విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్‌రావు అన్నారు. పుట్టంరాజు కళాక్షేత్రం వద్ద బుల్లెయ్య-రామలక్ష్మమ్మ కళాపురస్కారాన్ని రంగస్థల కళాకారులు తన్నీరు నాగేశ్వరరావుకు అందించారు. ఈసందర్భంగా జరిగిన సభకు వారణాశి రఘురామశర్మ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు మాట్లాడుతూ దివంగత తన తండ్రి తిరుపతయ్య కాలం నుంచి ఈప్రాంతంలో కళాకారులకు ఆదరణ అధికమన్నారు. మైకులు లేని రోజుల్లోనూ నోటి మాట/పాట/పద్యంగా పాడి వినిపిస్తూ ప్రేక్షకుల మన్ననలు పొందారన్నారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అద్దంకి సీమలో నేటికీ కళాపోషణలో ప్రజాదరణ అధికంగా ఉందన్నారు. చింతామణి నాటకంలో శ్రీహరి పాత్రధారి తన్నీరు నాగేశ్వరరావు నటనా కౌశలాన్ని వర్ణించాల్సి రావటం అభినం దనీయమన్నారు. పురస్కార గ్రహీత తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ నాటకరంగం అంటే తనకు ఎనలేని ఇష్టమని, ఈ పురస్కారం ద్వారా తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. అనంతరం ఆయన్ను పుట్టంరాజు కళాపురస్కారం అందించి సత్కరించారు. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా అద్దంకి విద్యుత్తు కార్యాలయాన్ని జిల్లాలోనే ప్రధమ స్థానంలో నిలిపిన ఈఈ నల్లూరి మస్తాన్ రావును సాహితీ వేత్తలు ఘనంగా సత్కరించి, జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి శైలజ దంపతులు, కేవి. పోలిరెడ్డి, చుండూరి మురళీ సుధాకర్, ఊటుకూరు రామకోటేశ్వరరావు, కూరపాటి రామ కోటే శ్వరరా వు, నాగేశ్వరరావు, శివరామ కోటేశ్వరరావు, పాపారావు, అనంత కోటేశ్వరరావు, చిరంజీవి, సుబ్బయ్య, ప్రసాదు పాల్గొన్నారు.



# కరాటే పోటీలలో నరసరావుపేట ఘన విజయం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకిలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే కుంగ్ ఫు టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో నరసరావుపేట టీం ఘన విజయం సాధించింది. ఆర్.బి డ్రాగన్స్ షటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గీతా మందిరం నందు జరిగిన ఈ పోటీలకు ఆరు రాష్ట్రాల నుండి 650 మంది హాజరయ్యారని నిర్వాహకులు నిర్వాహకులు చీఫ్ ఆర్గనైజర్ పి రాంబాబు, ఆల్ ఇండియా ప్రెసిడెంట్ జి సాయిరాం తెలిపారు. కరాటే రాష్ట్ర అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ మాట్లాడుతూ రాంబాబు గారు గత 20 సంవత్సరాలుగా గుంటూరులో ప్రతిసంవత్సరం జాతీయస్థాయి పోటీల్ని ఘనంగా నిర్వహిస్తూ ఉన్నారని, ఈ సంవత్సరం నేటివ్ ప్లేస్ అయిన అద్దంకిలో ఈ జాతీయ స్థాయి పోటీలు పెట్టాలనే ఉద్దేశంతో ఇక్కడ గీతా మందిరంలో గ్రాండ్ గా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ అతిథులుగా రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, చిన్ని శ్రీనివాసరావు, సీతారామయ్య , కాకాని అశోక్ , వడ్లవల్లి పూర్ణచంద్రరావు , పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి , మలాది శ్రీనివాసరావు తదితరులు హాజరై విజేతలకు శాలువాలు సర్టిఫికేట్లు షీల్డ్ లు బహూకరించారు. ఈ కార్యక్రమం విజయవంతం అయినందుకు కరాటే మాస్టర్లు రాంబాబు గారి టీంకు కరాటే మాస్టర్ వెంకటరత్నం అభినందనలు తెలియజేశారు .



# బాపట్ల సత్తా చాటిన నోరి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులకు రూపకల్పన చేసి బాపట్ల సత్తా చాటారు సుప్రసిద్ధ ఇంజనీర్ నోరి గోపాలకృష్ణమూర్తి. బాక్రానంగల్ డ్యాం, కొయిన హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ వంటి పలు ప్రాజెక్టులకు ఆయన రూపశిల్పిగా ఉన్నారు.1963 లో పద్మశ్రీ, 1972లో పద్మభూషణ్ పురస్కారాలను అందుకున్నారు.బాపట్లలో జన్మించి, బాపట్ల బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం చేసి అంతర్జాతీయ స్థాయిలో తెలుగువారి కీర్తి పతాకాన్ని ఎగురవేశారు ఆయన. ఇంటర్నేషనల్ లార్జ్ డ్యామ్స్ కాంగ్రెస్ కు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు నోరి. ఇండో బాంగ్లాదేశ్ జాయింట్ రివర్ కమిషన్ చైర్మన్ గా వ్యవహరించారు. ఎన్నో ఇంజనీరింగ్ అద్భుతాలను ఆవిష్కరించి, చరితార్థుల య్యారాయన. నేటితరం ఆయన్ను ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నోరి గోపాల కృష్ణమూర్తి 115వ జయంతి సందర్భంగా ఆదివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పటేల్ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆలపాటి గెలుపునకు అందరూ భాగస్వాములు కావాలి

- ఇక్కుర్తి శ్రీనివాసరావు



చుండూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: ఈనెల 27వ తేదీ జరుగునున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో జనసేన, తెలుగు దేశం, బిజెపిపార్టీల కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి గ్రాడ్యుయేటర్స్ మరియు అనుబంధ సంస్థల నాయకులు రాజేంద్రప్రసాద్ గెలుపునకు కృషి చేయాలని బాపట్ల జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు ఆశాభావాన్ని వ్యక్తంజేశారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో సుపరిచితుడు, అపారమైనటువంటి రాజకీయ అనుభవం ఉన్నవారు,అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి,మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి అందరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## నేడు అరవపల్లి తిరునాళ్ల సమన్వయ కమిటీ సమావేశం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలము అర్వపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామివారి దేవస్థానము నందు ఈనెల 17న మధ్యాహ్నం 3 గంల కు అరవపల్లి దేవలయ ప్రాంగణములో సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందని ఈవో వెం కట అప్పల చార్యులు తెలిపారు. ఈనెల 26న జరిగే శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ళ సందర్భమున స్వామి వారి దర్శనం నకు విచ్చేయు భక్తులకు ఎటు వంటి అసౌకార్యములు కలగకుండ శానిటేషన్, శాంతి భద్రతలకు భంగ ములేకుండ తగు సేవలు, కావల సిన ఏర్పాట్లు చేయుట గూర్చి సంభం దిత శాఖల అధి కారులతో సమన్వయ కమిటీ సమావేశము మండల తహసీ ల్దార్ సమ క్షంలో జరుగునని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి దీవి వెంకట అప్ప లాచ ర్యులు తెలిపినారు. ఈ సమావే శానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధి కారు లు, వివిధ శాఖల ఉద్యోగులు, ఉద్యో గులు, వివిధ ప్రజా సంఘాల నాయకు లు, స్వచ్ఛంద సేవ కార్యక్రమాల ప్రతి నిధులు హాజరు కావాలని ఈవో విజ్ఞప్తి చేశారు.

## మహాకుంభమేళాలో టిడిపి మన్నేపల్లి కార్తీక్ మిత్రబృందం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజ్ నందు జరుగుతున్న మహాకుంభమేళాలో మండలకేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన తెలుగుదేశం యువనేత, పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు మిత్రబృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గంగ యమున, సరస్వతి, త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం నదీజలాలకు నమస్కారం చేసి హారతులు సమర్పించారు. అనంతరం సమీపంలోని దేవస్థానంలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత మన్నేపల్లి కార్తీక్ వెంట మిత్రబృందం సభ్యులు ఉన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో 'స్వచ్ఛఆంధ్ర'పై నిర్లక్ష్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తుండగా మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో స్వచ్ఛఆంధ్రపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం అందుకు నిదర్శనంగా ప్రభుత్వాసుపత్రి ఆవరణమంతా పిచ్చిమొక్కలు చెత్తాచెదారం ఉండటం.సువిశాలమైన మండలంలో 23గ్రామ పంచాయతీలు సుమారు 40గ్రామాలు ఉండగా వైద్యసిబ్బంది అందుబాటులో లేకపోవడం వైద్యపరీక్షలకు వచ్చిన ప్రజలు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించడం అంతేకాకుండా అత్యవసర వైద్యసదుపాయాలు లేకపోవడంతో ఎమర్జెన్సీ చికిత్సలకు సుదూర ప్రాంతంలో ఉన్న పామూరు, నెల్లూరు, ఒంగోలు వైద్యశాలలకు వెళ్లి చికిత్స పొందుతున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం ప్రజారోగ్యంపై ఆరోగ్యసిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించకపోవడం శుభ్రత పరిశుభ్రతపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి పెట్టిన ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# ఉదయకిరణ్ ప్రశాంతి దంపతులకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: దాతృత్వం కలిగిన ఒక మంచి కుటుంబం ఉదయ్ కిరణ్ కుటుంబం అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. ఇటీవల కాలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఉదయ కిరణ్ దంపతులు ఇద్దరు ఆదర్శంగా నిలిచారన్నారు. ఇద్దరు రక్త దానం చేసి ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహకారం అందించినందుకు గాను వారి ఇద్దరినీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం సబ్ బ్రాంచ్ సన్మానించి వారికి సర్టిఫికెట్ ను అందజేశారు.ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ మానవ జీవితంలో సేవా దృక్పదము ఎంతో ముఖ్యమన్నారు. సేవా దృక్పథం కలిగిన ఈ ఏం.ఉదయ్ కిరణ్ ప్రశాంత్ దంపతులు ఆదర్శ కుటుంబానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ కాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎం పరమానంద కుమార్. సభ్యులు గం పాల వెంకటరెడ్డి. సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఆలపాటిని గెలిపించండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లి కోనలో కూటమి ప్రభుత్వం బల పరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు(1)మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా గ్రాడ్యుయేట్ ఓటర్లను డోర్ టు డోర్ తిరిగి టిడిపి శ్రేణులు అభ్యర్థించారు.ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓ మలుపు అన్నారు. విద్యాలయాలు స్థాపించి ఎందరికో విద్యాభ్యాసం చేసినటువంటి ఘనత వారికి ఉన్నదని,అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే విద్యావంతులకు ఎంతో ఉపయోగకరమని,అభివృద్ధిలో తోడ్పాటు అని ప్రతి ఒక్క ఓటరు ను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయన ప్రసాద్,మాజీ ఎంపీపీ వేజెంళ్ళ సతీష్,వెజెంళ్ళ సోమశేఖర్, నీటి సంఘం డైరెక్టర్ ఇబ్రహీం ఖలీల్,మాజీ సర్పంచ్ మండవ రామకోటేశ్వరరావు,రాజ్ కిషోర్ రావూరి నవీన్,రావూరి వరప్రసాద్,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రి బాటలో తనయుడు రాకేష్‌వర్మ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది గత 20 సంవత్స రాలుగా అనేక సేవలు అందిస్తున్న వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్ర వర్మను వారి తనయుడు రాకేష్ వర్మకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. వేగేశన ఫౌండేషన్ బాపట్ల, శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, బాపట్ల జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరము ఆదివారం టౌన్ హాల్ లో నిర్వహించారు. ఈ శిబిరాన్ని వేగేశన ఫౌండేషన్ చైర్మన్ తనయుడు రాకేష్ వర్మ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ తరపున గత కొన్ని సంవత్సరాలుగా ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నాము. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని శంకర కంటి ఆసుపత్రి వారిని అభినందిస్తూ మాకు అదృష్టంగా భావించి ఇంకా మంచి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించారు. ఎంపిక చేసిన వారిని కంటి లోపల అద్దం అమర్చి శస్త్ర చికిత్స భోజన వసతి సౌకర్యం శంకర్ కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు వారు సమకూర్చడం జరుగుతుందన్నారు. ప్రయాణ సౌకర్యం ఉచితం అని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మారియా ఫారూకి, డాక్టర్ అనూష, పేరా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీలోకి భారీ చేరికలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలంలోని కాపుల పాలెం గ్రామానికి చెందిన సుమారు 150 కుటుంబాలు చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్య సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ సమిష్టిగా పనిచేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంగా ముందుకు తీసుకెళ్దామని గ్రామాల పరంగా ఎటువంటి సమస్యలున్న నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పాలిపోయిన పెద్ద అంకిరెడ్డి, కావూరి యద్దల రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కోటపాటి చంద్రశేఖర్ కుమార్తె వివాహం





పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు సోదరుడు కోటపాటి చంద్రశేఖర రావు, సుధారాని కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ పంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకాలలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి పాల్గొని నూతన వధూవరులు సాయి భావన, అభిలాష్ చౌదరిలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కోటపాటి జనార్ధన రావు,పువ్వాడి రామారావు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, మార్నేని రామకృష్ణ, అడుసుమల్లి నరసింహులు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రామావతారంలో దర్శనమిచ్చిన మువ్వగోపాలుడు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వేణుగోపాలుడు హనుమంత వాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యనిర్వాహన అధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు పర్యవేక్షణలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా హనుమంత వాహనం ఉభయ దాతలు కశెట్టి జగన్ బాబు వారిచే ప్రత్యేక పూజలు అర్చకులు కారంపూడి రమణచార్యులు, ఆగమ నాచార్యులు లక్ష్మణ తిలక్, కారంపూడి సాయి మోహన్‌చే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిం చారు. స్వామి వారికీ విశేష అలంకరణ కూనపులి రమణ శర్మ అలంకరిం చారు. అనం తరం తర్లుపాడు మాడ విధుల్లో భక్తుల కు దర్శనం ఇవ్వగా భక్తులు స్వామివారికి కాయాక ర్పూరాలతో బ్రాహ్మ రథం పట్టారు. ఉభయదాతలు కశెట్టి జగన్ బాబు వారిచే వినోద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల వాహన ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

# ఎల్‌వి కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని జాంధ్రపేట నందు ఎల్‌వి కన్వెన్షన్ హాల్‌ను శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి సదుపాయాలతో ఈ కళ్యాణ మండపాన్ని నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గజబలి శీను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధి వెంకట బుచ్చేశ్వరరావు, మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరావు, చిన్నారావు, రేణుకేశ్వరరావు, రాజా, కాలేషా, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సీఎం చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న వర్గీస్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రీసైకిలింగ్ నిర్వహణలో ప్రధాన పాత్ర నిర్వహించిన ఉలవపాడులోని సెయింట్ జోసెఫ్ పాఠశాల కరస్పాండెంట్ కె.వి.వర్గీస్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం శాలువాతో సత్కరించి, షీల్డ్, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఐటిసి కంపెనీ వారు 51 పాఠశాలల్లో నిర్వహించిన రీసైక్లింగ్ వేస్ట్ మెటీరియల్ భాగంగా సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రథమ స్థానం సాధించింది. ఐటీసీ కంపెనీ వారు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రథమ స్థానం సాధించినందుకు కరస్పాండెంట్ వర్గీస్‌కు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# మాలలు ఆర్థికంగా ఎదగాలి: పెదపూడి విజయకుమార్



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ మాలలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన నందు మాలమహానాడు మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశం అద్దంకి నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు అంకం కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మాలలు ఆర్థికంగా ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాల కార్పొరేషన్ ద్వారా అందజేస్తున్న రుణాలు దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని వినియోగించు కోవాలని, కేవలం సబ్సిడీ చూసుకోకుండా ఆ ఋణం ద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా స్వయం స్వావలంభన సాధించాలని చెప్పారు. దళితుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కార్పొరేషన్‌కి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా మాలలకి దళితులకి అందే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర బడ్జెట్ లో మాల కార్పొరేషన్‌కి ఎక్కువ నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. గత ఐదేళ్ల కాలంలో మాల కార్పొరేషన్ కి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని అన్నారు. కార్యక్రమానికి ముందుగా బంగ్లా రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోగుల వీరాంజనేయులు, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గోపతోటి శాంసన్, స్వర్ణ వంశీకృష్ణ, నల్లగుండ్ల శ్రీనివాసరావు, అంకం నాగరాజు, ఆంజనేయులు, కాంతారావు, శ్రీకృష్ణ, రాజశేఖర్, అమర్, చందు, గురవయ్య, సీనియర్ న్యాయవాది రూపేష్, ఉద్యోగులు పూర్ణచంద్రరావు, ఏడుకొండలు, శిరీష్, వీరాంజనేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మీ సోదరుడిగా భావించండి

మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం

గత కొన్నేళ్లుగా మోపాడు ప్రాజెక్టు తూము గేట్లు పట్టించుకున్న పాపాన పోలేదు

మంచి చేయాలన్న ధ్యేయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పార్టీ బలోపేతానికి అందరం కష్టపడదాం

మోపాడులో వైసిపి వీడి టిడిపిలో చేరిన 50 కుటుంబాలకు చెందిన 94 మంది


మైనారిటీ సోదరులు టిడిపిలోకి రావడం అభినందనీయం

టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: వెనకబడి ఉన్న కనిగిరి నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకే తాను రాజకీయంలోకి వచ్చానని సంపాదన కోసం రాలేదని మీ సోదరుడిగా నన్ను భావించి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మోపాడు బంగ్లా వద్ద 50 కుటుంబాలకు చెందిన 94 మంది వైసీపీ వేడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కొన్నేళ్లుగా మోపాడు రిజర్వాయర్ ప్రాజెక్టు తూము గేట్లు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మంచి చేయాలన్న ద్యేయమే టిడిపి కూటమి లక్ష్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరం కష్టపడదాం అన్నారు. మైనారిటి సోదరులు వైసిపి వీడి తెలుగుదేశం పార్టీలోకి రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి రామారావు, యారవ శ్రీనివాసులు, చుంచు కొండయ్య, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, మోరుబోయిన నరసింహారావు, మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, దారపనేని సుబ్బారావు, మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్ పాల్గొన్నారు.





# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆదివారం మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. తొలుత రూ.8.83 లక్షల 15 ఫైనాన్స్ నిధులతో నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన ట్రాక్టర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ పొదిలి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం కాటూరి వారి పాలెం గ్రామంలో 33/11 కె.వి నూతన అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. వేసవిలో కరెంట్ వాడకాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఇబ్బంది పడకుండా అదనపు33/11 కె.వి పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఈ పాలగిరి శ్రీనివాసులు, ఏడి దుండ్లపాటి హరిబాబు, ఏఎ్ కామసాని మోహన్ రెడ్డి, ఎలక్ట్రికల్ కంట్రోలర్ కంచర్ల రమేష్ బాబు, నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్



మారుతీరావు కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి ఆవులూరు ఎలమంద, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాస్ ,మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ ఉపసర్పంచ్ కాటూరి చిన్నబాబు, మండల టిడిపి కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి, షేక్ రసూల్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ సర్పంచ్ ఉలవ గోపి, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ప్రముఖ న్యాయవాదులు ఉడుముల లక్ష్మారెడ్డి, ఎస్.ఎం భాష, షైక్ షాబీర్, మాజీ ఎంపిటిసి సయ్యద్ ఇమ్మాంస, తానికొండ వెంకట్రావు, మైనారిటీ నాయకులు షేక్ మౌలాలి, షేక్ కాలేషా, మాజీ వాడి సభ్యుల జ్యోతి మల్లికార్జున, కొండాయపాలెం సర్పంచ్ సన్నబోయిన సుబ్బారావు, ముని శీను ,షేక్ మొహమ్మద్, ముల్లా షరీఫా పొదిలి పట్టణ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, డి. వెంకట్రావు,మహిళా నాయకులు షేక్ మెహర్ ఉన్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా... ఉల్లాసంగా...

## భాష్యం హైస్కూల్లో జోనల్ స్పోర్ట్స్ మీట్ పాల్గొన్న విద్యార్థులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఒలంపిక్స్‌లో గెలిచి విజేతలుగా నిలిచిన వారి గురించి తెలియజేస్తూ విద్యార్థులలో చీమకుర్తి ఎస్ఐ కృష్ణయ్య స్ఫూర్తి నింపారు. ఆదివారం చీమకుర్తి పట్టణంలోని భాష్యం హై స్కూల్, 15, 16వ తేదీలలో జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీమకుర్తి ఎస్సై కృష్ణయ్య, మాజీ జడ్పీటీసీ గోగినేని వెంకటేశ్వర్లు, ప్రకాశం జోనల్ ఇన్ ఛార్జ్ కృష్ణ గణేష్, గవర్నమెంట్ పీడీ ఎన్.టి.ప్రసాద్ హాజరైనారు. ఒంగోలు-రామ్ నగర్ బ్రాంచ్, ఒంగోలు శివాజీ నగర్ బ్రాంచ్, చీమకుర్తి బ్రాంచ్ విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా క్రీడాజ్యోతిని వెలిగించి జాతీయ, క్రీడా జెండాలను ఎగురవేశారు. కోకో, కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిట్, లాంగ్ జంప్, షాట్ పుట్, త్రోబాల్, డాడ్జ్ బాల్ మొదలగు ఆటలను సీనియర్ జూనియర్ విభాగాలలో నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథులు చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయకృష్ణ, బ్రాంచ్ ఫాలో ఫాలో అప్ ఇన్చార్జి ఆజాద్ బాష పాల్గొన్నారు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం తోపాటు మానసిక స్థిరత్వాన్ని కూడా తెచ్చే విధంగా క్రీడలు తోడ్పడతాయని. విద్యార్థులకి శారీరక ఆరోగ్యాన్ని అందించడంలో క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని శ్రీకృష్ణ గణేష్ తెలియజేసారు.

# క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమంకు మంత్రి రాక



మద్దిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఏడుగుండ్ల పాడు గ్రామంలో ఆరోగ్యశాఖ అధ్వర్యంలో ఈనెల 18వ తేదీన మంగళవారం క్యాన్సర్ స్క్రీనింగ్ పై నిర్వహించే అవగాహన కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి సత్య కుమార్, సినీనటి గౌతమి పాల్గొంటారని డి.ఎం.హెచ్.ఓ వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగా గ్రామం లోని వెల్నెస్ సెంటర్ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఏర్పాట్లు ముమ్మరం చేసిన వైద్యశాఖ క్యాన్సర్ స్క్రీనింగ్‌పై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడానికి అధికారులు ఏడుగుండ్లపాడులో ఏర్పాటు చేయు కార్యక్రమం కోసం పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటులను జిల్లా మండల వైద్య అధికారులు ఆదివారం పరిశీలించారు. గ్రామంలో ఉన్న వెల్నెస్ సెంటర్ పరిశీలించి అక్కడ సినీ నటి గౌతమితో క్యాన్సర్‌పై అవగాహన కోసం ఒక వీడియో ప్రోమోను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం జరగనున్న ఈ కార్యక్రమానికి బందోబస్తు విషయమై స్థానిక ఎస్సై శివరామయ్యతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిల్పా సౌందర్య, మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య శాఖ వైద్యులు శ్రావణ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేదల ఆరోగ్య విషయంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఆదివారం ఉదయం వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 20 మందికి ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు..ఈ సందర్భంగా గత వైసిపి ప్రభుత్వం లో ప్రజల ఆరోగ్య విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రైవేటు ఆసుపత్రిలో లక్షల రూపాయల్లో ఖర్చు పెట్టి వైద్యం చేపించుకున్నప్పటికీ ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా ఒక్క రూపాయి కూడా చెల్లించని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు సరైన వసతులు కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది పేదల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా అందిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. మొత్తం 20 మందికి రూ.1901127లను చెక్కుల రూపంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీను, చెరుకూరి సూర్యనారాయణ, గుమ్మడి బ్రహ్మయ్య, అమరనేని రాములు, కొల్లి అవినాష్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా జక్కా సుబ్రహ్మణ్యం ఏకగ్రీవం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు, ఎన్నికల అధికార ప్రతినిధి మూల.శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంఘ సభ్యులందరూ ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జక్కా సుబ్రహ్మణ్యం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనను బలపరచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు, ఆర్యవైశ్య పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జక్కా కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు విశ్వనాధుని జగదీష్ కుమార్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంటు శేగు ప్రసాద్, ఆర్యవైశ్య పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి చీరలు అమ్మకం ద్వారా పెరిగిన ఆదాయం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన చీరలను ది 16-2-2025 తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఎం గోపి ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి చే బహిరంగంగా వేలం పాట నిర్వహించగా ఆలయానికి విచ్చేసిన అనేకమంది భక్తులు చీరలను బహిరంగ వేలం పాటలు పొంది ఉన్నారు దేవస్థానమునకు చెందిన 425 చీరలు వేలంలో పెట్టగా వాటి మీద రూ.1,00,325 అమ్మకం ద్వారా ఆదాయము లభించినది ఈ కార్యక్రమంలో భక్తులు, దేవస్థానం సిబ్బంది, ఆలయ పూజారులు పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్‌గా మోటుమర్రి నియామకం



బాపట, మేజర్ న్యూస్: ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ బాపట్ల జిల్లా ప్రజా సంబంధ విభాగానికి చైర్మన్ గా మోటుమర్రి వెంకట నాగ శివప్రసాద్ ను బి ఆర్ స్టేడియం రోడ్(గుంటూరు) నేషనల్ ఆఫీస్ కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ షేక్ సిరాజుద్దీన్ నియామక పత్రాలు అందించారు. అనంతరం జరిగిన సభలో వెంకట నాగ శివప్రసాద్ మాట్లాడుతూ పేదలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజల యొక్క సమస్యలను చట్టపరంగా న్యాయపరంగా తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని, నిరుపేదలకు విద్యా వైద్య సహకారాలు అందిస్తూ ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలు పేదలకు అందేలా, అలాగే చట్టాన్ని న్యాయస్థానాన్ని గౌరవిస్తూ బాపట్ల జిల్లాలో మానవ హక్కులకు భంగం కలిగించే వారి పై న్యాయపరంగా చట్టపరంగా పోరాడుతానని అన్నారు. ఈ సభలో రాష్ట్ర కమిటీ మెంబర్ భగవతుల ప్రసాద్, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ ఖాదర్, జిల్లా వైస్ చైర్మన్ కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు, స్థానికులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ




గిద్దలూరు, మేజర్‌న్యూస్: యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్నా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతు విద్యార్థి దశ నుంచే పాఠ్యాంశాలను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి శతశాతం ఉత్తీర్ణత సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేంకటేశ్వర నాయక్ సభ్యుల కుశాంత్ రెడ్డి, రత్నం, సిద్దయ్య, శ్రీనివాసులు, కాశయ్య, శ్రీనివాసరెడ్డి, నాయబ్ పాల్గొన్నారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి: ఏవో



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులకు వ్యవసాయ సంక్షేమ పథకాలు పొందాలంటే విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించారు. రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు సమీపంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం జెరాక్సు కాపీలు, ఆధార్ నమోదుకు అనుసంధానం అయిన ఫోన్ నెంబర్ తీసుకువెళ్లి నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ సిబ్బంది కంప్యూటర్ నందు రిజిస్ట్రేషన్ చేస్తారని విశిష్ట గుర్తింపు సంఖ్యతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు పొందవచ్చని ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణలో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టినట్లు రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఏవో సంపత్ కుమార్ తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి డాక్టర్ వెంకటకృష్ణారావు చేస్తున్న కృషి అభినందనీయం



రేపల్లే, మేజర్‌న్యూస్: సమాజంలో సేవ చేసే వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుని సమాజంలో ఎంతగానో ఉన్నత స్థానాన్ని అందిస్తారని ప్రముఖ పారిశ్రామికవేత్త మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం కైతే పల్లి గ్రామంలో ప్రవా సాంధులు డాక్టర్ వెంకటకృష్ణ కుటుంబరావు కు సన్మాన కార్యక్రమంలో మోపిదేవి పాల్గొని మాట్లాడుతూ ప్రవాసాం ధ్రులు గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీ యమని తద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల హృదయాలను గెలుచుకోవచ్చని ఆయన తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ సమాజంలోని పేదలకు చేయూత నందిం చాల్సిన బాధ్యత అందరపైన ఉందని అలా చేసిన వారిని ప్రతి పేదవారు ఎంతగానో గౌరవిస్తారని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్ మండలి అంజయ్య మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన వెంకట కృష్ణారావుకు పీస్ ఫుల్ సంస్థ డాక్టరేట్ అందించడం గర్వించదగిన విషయం అన్నారు. ఇలాంటివారు గ్రామాల అభివృద్ధికి చేస్తు న్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దు ఆర్థికంగా నష్టపోవద్దు



రేపల్లే, మేజర్‌న్యూస్: సైబర్ ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని ఆర్థికంగా నష్టపోవద్దని పట్టణ ప్రజలకు రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.రేపల్లె పురపాలక సంఘ ప్రజారోగ్య శాఖ కు సంబంధించిన డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు పురపాలక సంఘ కార్యాలయం నందు చెల్లించి తగు రసీదు పొందవలసిందిగా కమిషనర్ వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని హొటల్స్, హాస్పిటల్స్ యజమానులు షాపుల వారికి సెల్ నెంబర్ 63 0 0805117 నుండి కాల్స్ వస్తున్నవి. ట్రేడ్ లైసెన్స్ ఫీజులు నెంబరు 8349772206. కి ఫోన్ పే చేయవలసిందిగా సైబర్ నేరగాళ్లు కాల్స్ చేస్తున్నట్లు షాపు యజమానులు కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చినట్లు ఫోన్ నంబర్లు పరిశీలించగా ఫేక్ కాల్స్ గా గుర్తించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.కావున పురపాలక సంఘమునకు చెల్లించవలసిన వివిధ రకముల టాక్సు, రేటు లైసెన్స్ ఫీజులు పురపాలక సంఘ కార్యాలయం నందు చెల్లించి తగు రసీదు పొందవలసిందిగా కమిషనర్ తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల సమావేశం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల బోర్డు మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థినీ విద్యార్థులు కార్యవర్గ అభివృద్ధి కమిటీ సర్వ సభ్య సమావేశం ఆదివారం సాయంత్రం బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాల క్రీడా మైదన ఆవరణలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షు డు విన్నకోట సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగింది. 75,76 సం. వార్షికోత్సవం 13.04.2025 జరుగు కార్యక్రమము గూర్చి చర్చించారు. రదైన వార్షికోత్సవ తేదీ ప్రకటన ఆహ్వాన పత్రంలో పొందుపరిచిన అతిథులను మరలా వారి ఆమోదంతో ఆహ్వానించాలని అన్నారు. ఆహ్వాన పత్రికలను మరిన్ని ముద్రించాలని తీర్మానించారు. తదుపరి సమావేశం 23.02.2025 న నిర్వహించుటకు తీర్మానించారు. సమావేశంలో కార్యదర్శి కొలగాని సత్యనారాయణ, పి.వి.కృష్ణయ్య, తోట రామాంజనేయులు, కుర్ర రవీంద్రబాబు, ఎన్ దుర్గాప్రసాద్, గంట శివ శంకర్ రావు, కత్తి శ్రీనివాసరావు, కాజా ఖాన్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పగడాల రంగస్వామి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం పెళ్లి నిశ్చితార్థం మా స్నేహితుడు ఎం.లక్ష్మీనారాయణ కుమారుడు క్రాంతి కుమార్ నిశ్చితార్థం హాజరైన గిద్దలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి, హాజరైన కాల్వ శ్రీనివాసరావు, రాయదుర్గం ఎమ్మెల్యే చీఫ్ ఈపు బంధువులతో నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు తేదేపా నాయకుల సహకారం




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ చేపడుతున్న కట్టుదిట్టమైన ఏర్పాట్లకు, పట్టణ తెలుగుదేశం నాయకులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఇటీవల జిల్లా ఎస్పీ గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిశీలన సమయంలో గిద్దలూరు పట్టణంలో నేరాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలివ్వటంతో పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీస్ శాఖ సన్నద్ధం అయ్యారు. అదే విధంగా గిద్దలూరు పట్టణంలో నేరాల ను అరికట్టేందుకు 'డ్రోన్ కెమెరా' ఎంతో ఉపయోగకరమని భావించిన గిద్దలూరు పట్టణ తెలుగుదేశం నాయకులు వేము లపాటి చంటి మరియు మరడ దిలీప్ లు, నూతన 'డ్రోన్ కెమెరా'ను ఆదివారం ఉదయం గిద్దలూరు పోలీస్ స్టేషన్‌లో పట్టణ సీఐ సురేష్‌కి బహుకరించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ డ్రోన్ కెమెరా అందచేసిన వారిరువురిని అభినందించి, ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: చత్రపతి శివాజీ సేవా సంఘ్, విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, ఆధ్వర్యంలో చీరాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక బోస్ నగర్ ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి చీరాల నగరం అంతా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో మహిళలు, యువకులు, శివాజీ సైనికులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.





# మానసిక ఉల్లాసం కోసం వ్యాయామం చేయాలి

**మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి**

పొదిలి, మేజర్ న్యూస్: దేహదారుద్యానికి, మానసిక ఉల్లాసానికి ప్రతిరోజు ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ చేయాలని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి కోరారు. ఆదివారం స్థానిక దర్శి రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జెడ్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. జిమ్‌సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని జెడ్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ నిర్వాహకులు షేక్ జిలానీ భాష శాలువాకప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి ఆవులూరు ఎలమంద, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ ఉపసర్పంచ్ కాటూరి చిన్నబాబు, మండల టిడిపి కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ రసూల్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ సర్పంచ్ ఉలవ గోపి, ప్రముఖ న్యాయవాదులు ఉడుముల లక్ష్మారెడ్డి, ఎస్.ఎం భాష, షైక్ షబ్బీర్, మాజీ ఎంపిటిసి సయ్యద్ ఇమ్మాంన, తానికొండ వెంకట్రావు, షేక్ మొహమ్మద్, ముల్లా షరీఫా పొదిలి పట్టణ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.


## పోటీ పరీక్షల్లో రాణించాలి



దర్శి, మేజర్‌న్యూస్: ఏకాగ్రతతో కూడిన నిగ్రహ శక్తి ఉంటేనే పోటీ పరీక్షలలో రాణించగలరని మానవత స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక డాక్టర్ అంబేద్కర్ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో, పదొవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పరీక్షలు- మెళకువలు అనే అంశంపై విద్యార్థులను చైతన్య పరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మాధవరావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కపురం శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎన్. సి.హెచ్ సుబ్బారావు, ఎన్.ఎస్.పి కాలనీలోని మండల పరషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌యం బసవయ్య, కొత్త వెంకటాపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు చింతా తిరుపతిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి కపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వొత్తిళ్లకులోను గాకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అనేక విషయాలను విద్యార్థులతో సుబ్బారావు, బసవయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పంచుకొని వారిని చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో దాత చింతా తిరుపతిరెడ్డి విద్యాసంస్థకు 20 కుర్చీలను బహుకరించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జె.సుశీలమ్మ, అనిల్, నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో హావిష్ ఆర్థో క్లినిక్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని సీనియర్ సిటిజన్స్ నాయకులు తెలిపారు. ఆదివారం సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో హవిష్ అర్థో క్లినిక్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో షుమారు అరవై మందికి పైగా రోగులు తమ ఎముకలకు సంబంధించిన వైద్య చికిత్సను పొందారని, డాక్టర్ సజ్జ చెన్నకేశవ రావు రోగులను పరీక్షించి బరువు,బిపి చెక్ చేసి చికిత్స అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి అత్తలూరు రామారావు, ముఖ్య సలహాదారు వివిఎస్ఆర్ శర్మ, బక్క జయరామిరెడ్డి, బత్తుల శామ్యూల్, జి.వెంకట్రావు, అచ్యుత్, బాబూరావు, కోట వేంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం మహిళా సంఘం అధ్యక్షురాలుగా బండ్ల తిరుమలాదేవి ఎన్నిక



వేటపాలెం, మేజర్‌న్యూస్: విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల దేవాంగ ప్రతినిధులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బాపట్లజిల్లా చీరాల వేటపాలెంకు చెందిన వారికి ప్రాధాన్యత లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం తృతీయ కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వటం జరిగినది. చీరాల మండలం దేవాంగపురిచెందిన చీరాల మాజీ జెడ్పిటిసి పృద్వి అరుణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం మహిళ విభాగానికి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘంకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా పందిళ్ళపల్లికి చెందిన యారాసు అరుణ్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పసుమర్తి మల్లికార్జున రావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా గుంటూరు మధుసూదన్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చల్లా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వటం జరిగినది. తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నక్కిన చిన్న వెంకట రాయుడు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. నూతనంగా ఎంపికైన వీరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రదేవాంగసంఘ సభ్యులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరాటేలో వివేకా విద్యార్థుల ప్రతిభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన కరాటి పోటీలలో శ్రీ వివేక స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆర్ బి డ్రాగన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే కుంగ్ ఫ్యూ, తెక్వాండో ఛాంపియన్షిప్-2025 పోటీలలో వేటపాలెం శ్రీ వివేక హై స్కూల్ విద్యార్థులు పాల్గొని తన ప్రతిభను చాటారు. ఆరవ తరగతికి చెందిన షేక్ ఫరీదా ఎల్లో బెల్ట్ విభాగంలో సెకండ్ ప్లేస్, నాలుగో తరగతికి చెందిన ఎస్కే హుస్సేన్ వైట్ బెల్ట్ విభాగంలో థర్డ్ ప్లేస్, పి జస్వంత్ వైట్ బెల్ట్ విభాగంలో సెకండ్ ప్లేస్, కే.మనోజ్ వైట్ బెల్ట్ విభాగంలో ఫస్ట్ ప్లేస్, సిహెచ్ హేమ వర్షా వైట్ బెల్ట్ విభాగంలో ఫస్ట్ ప్లేస్, బి యశ్వంత్ వైట్ బెల్ట్ కటావే భాగంలో ఫస్ట్ ప్లేస్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ కావూరు నరేందర్ రెడ్డి గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

## కూటమి ప్రభుత్వంతోనే రజకుల అభివృద్ధి




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే రజకుల అభివృద్ధి సాధ్యపడుతుందని టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియోజవర్గ కన్వీనర్ పురిమెట్ల యల్లయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రజకులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అందుకనే ఓటుతోనే వైసీపీకి రజకులు బుద్ధి చెప్పారని ఆయన ఆరోపించారు. రజకులు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ఆదరణ త్రీ పథకం పెట్టి కులవృత్తిదారులందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆశయమన్నారు. రజకులు అభివృద్ధి కొరకై అధునాతన దోబీ ఘాట్లను ఏర్పాటు చేయాలని అలాగే పాత దోబిగాట్లను తక్షణమే రిపేరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులు ఆదేశించడంపై దర్శి నియోజవర్గ కన్వీనర్ పురిమెట్ల యల్లయ్య అభినందన తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. అలాగే బీసీలకు రక్షణ చట్టంకై సబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కుల వృత్తులు చేసుకొని కుటుంబాలకు తలసరి ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించడం పట్ల దర్శి నియోజవర్గ కన్వీనర్ పురిమెట్ల యల్లయ్య కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. తదుపరి స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాల కథలు చదివించటం, పిల్లలతో వారికి నచ్చిన బొమ్మలు వేయటం జరిగింది. ఈ సందర్భంగా ఉప గ్రంథపాలకురాలు మాట్లాడుతూ పిల్లలు చిన్న వయస్సులోనే కళ్ళ జోడుతో కనిపిస్తున్నారు. టీవీ, సెల్ ఫోన్లకు దగ్గరగుట వల్ల అనేక అనర్థాలకు గురవుతున్నారని, ఖాళీ సమయాల్లో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవాలని, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రంథాలయ సిబ్బంది యస్.అనిల్‌బాబు, పి.ఇమ్మానుయేలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విశేషాలంకరణలో ధ్యాననారాయణస్వామి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి గ్రామానికి సమీపంలో నారకొండపై వెలసిన ధ్యాననారాయణ స్వామి దేవస్థానం నందు స్వామివారిని విశేష అలంకర ణలు చేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం నిర్వాహకులు పాశం పెద్దక్క, తోట రామయ్య, పి.రామిరెడ్డి అధ్వ ర్యంలో పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని పట్టువస్త్రాలు పూలమాలలతో అలంక రణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సమీపంలోని నాగేంద్రస్వామి పుట్టవద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు దేవస్థానం నిర్వాహకులు భోజనవసతి కల్పించారు.

## చదవడం మాకిష్టం కార్యక్రమం



న ం త వ ూ గ ు ల ూ ర ు మేజర్‌న్యూస్: స్థానిక మండలశాఖ గ్రంథాల యంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథ పాలకులు బి.విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 22మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నట్టు ఆయన తెలిపారు.







# విజయవంతంగా ముగిసిన బాలోత్సవం

## అతిథులుగా ఎమ్మెల్యే దామచర్ల, ఎస్పీ ఏఆర్ దామోదర్ హాజరు

## ఆకట్టుకున్న సైన్స్ వైజ్ఞానిక, అలరించిన కళా ప్రదర్శనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాలోత్సవాలు బాలల భవితకు బంగారు బాటవేస్తాయని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం నాడు పివిఆర్ మైదానంలో ప్రకాశం బాలోత్సవం ద్వితీయ పిల్లల పండుగ ఆనందోత్సాహాల నడుమ అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లాల నలుమూలల నుంచి వేలాదిగా విద్యార్థులు తరలివచ్చారు. ఒంగోలు శాసనసభ్యులు దామాచర్ల జనార్ధనరావు, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, జిల్లా విద్యాధికారి అత్తోట కిరణ్ కుమార్, నగర మేయర్ గంగాడ సుజాత, భ్రమర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ అధినేత డాక్టర్ సతీష్ ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. బాలోత్సవం వేడుకలు సందర్భంగా జరిగిన సభలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం అవసరం అని ఆ విజ్ఞానాన్ని వెలికితీసేందుకు కృషి చేస్తున్న బాలోత్సవ కమిటీ నిర్వాహకులను ఆయన అభినందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యనే అందించాలని,




వారిపై తల్లిదండ్రులు ఒత్తిడి తేకూడదని సూచించారు. విద్యా - విజ్ఞానం సముపార్జించడం 1000 కోట్లతో సమానమన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారిలో ప్రతిభా పాటవాలు వెలికి తీసేందుకు కృషి చేయాలన్నారు. బాలోత్సవాలు విద్యార్థులలో పోటీతత్వం అలవరచటంతో పాటుగా విజ్ఞానం పెంపొందించేందుకు దోహదపడుతు న్నాయని కితాబిచ్చారు. వ్యాస రచన, వక్తృత్వం, పద్యం, కథ చెప్పటంలతో పాటు 8 వేదికలపై ప్రదర్శించిన లఘునాటికలు, జానపద నృత్యాలు, ఏకపాత్రలు, కోలాటం, సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రాలేఖనం, మట్టితో బొమ్మలు,పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బాలోత్సవ కమిటీ అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ ప్రారంభ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ ఎం. శ్రీనివాసరావు, బాలోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు ఏ.వి. రమణారెడ్డి, అమరావతి బాలోత్సవం కార్యదర్శి యు.వి. రామరాజు, యూ.టి.యఫ్. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, ఎంఈఓలు కిషోర్ బాబు, బాలాజీ, బాలోత్సవ కమిటీ నిర్వాహకులు కె.సుబ్రహ్మణ్యం, డి. వీరాంజనేయులు, ఎస్. రవి, జి.ఉమామహేశ్వరి,అబ్దుల్ హై, సిహెచ్ జయప్రకాశ్‌రావు, దామా శ్రీనివాసరావు, సి.హెచ్.వినోద్ ,కె.యఫ్ బాబు, వి.బాలకోటయ్య, డి.యల్. ప్రసాద్, యస్.కె. ఖాజా హుస్సేన్, ఆర్.యన్.సురేష్, యు.భాస్కర్, బి.తిరుపతయ్య,మండ్ల శ్రీనివాసులు, యన్.చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు టి. నారాయణరావు, జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి. జవహర్,వి. మాలకొండారెడ్డి సహా వివిధ ప్రజాసంఘాల నాయకులు, తల్లిదండ్రులు ఈ ఉత్సవాలను సందర్శించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 5000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి 300 మంది ఉపాధ్యాయులు, వందమంది ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, వందమంది ఎన్సిసి కార్యకర్తలు పలువురు మహిళా కార్యకర్తలు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. 13 కమిటీలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాయి.




# శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదివారం పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని 22వ డివిజన్ నందు కుట్టుబోయిన లింగయ్య కుమార్తె ఓణిల వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశ్వీదించారు. అనంతరం నగరంలోని 19వ డివిజన్ భాగ్యనగర్ 4వ లైనులో మలసాని శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. అక్కడ నుండి స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హల్‌లో మగ్గం శ్రీనివాసరావు కుమార్తె నిశ్చతార్థం వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నగరంలోని ఎంఎస్ ఫంక్షన్ హల్‌లో ఉన్నామదల వెంకట నరసయ్య కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు. తూర్పునాయుడుపాలెం గ్రామంలో మన్నే కిషోర్‌కుమార్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.



# వికాస్ అగ్రోస్ ఆధ్వర్యంలో డీలర్ల సదస్సు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కర్బన సహిత సూక్ష్మ పోషకాల తయారీలో అగ్రగామి వికాస్ ఆగ్రోస్ సంస్థ వికాస్ ఆగ్రోస్ 28వ జోనల్ డీలర్స్ సదస్సు ఒంగోలులో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, విశిష్ట అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా వికాస్ సంస్థల అధినేత కనగాల సత్యనారాయణ మాట్లాడుతూ 28 ఏళ్లుగా 9 రాష్ట్రాలలో కర్బన సహిత పోషకాలు తయారుచేసి లక్షలాది మంది రైతుల మన్ననలు పొందామని చెప్పారు. సంస్థ వివిధ ప్రాంతాలలో తద్వారా సూక్ష్మ పోషకాల లోపాలను గ్రహించి అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు నిర్దేశించిన ఉత్పత్తులను తయారు చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యఅతిథి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా నాణ్యమైన సూక్ష్మ పోషకాలు తయారు చేస్తూ రైతులకు అందిస్తున్నారని, సంస్థతో నాకు 15 సంవత్సరాల అనుబంధం ఉందని చెప్పారు. రైతు సదస్సులు ఎంతో విజయవంతంగా నిర్వహించడం సంతోషకరమన్నారు.



విశిష్ట అతిథి ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ వికాస్ సంస్థలు అందించే సూక్ష్మ పోషకాలు తర్లుపాడు ఏడీఏగా విధులు నిర్వహిస్తున్నప్పటి నుంచి జిల్లా వ్యవసాయ అధికారిగా ఇప్పటివరకు సంస్థతో అనుబంధం ఉందన్నారు. వికాస్ సంస్థల ఉత్పత్తులతో రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందని తెలియజేశారు. తదుపరి గణనీయంగా వ్యాపారం చేసిన డీలర్లకు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సదస్సులో జనరల్ మేనేజర్ వి.విజయకుమార్, ఏఎస్ ఎం.వెంకట్రావులు పాల్గొన్నారు.

# మిర్చి రైతుకు కన్నీటి కష్టాలు

## వ్యాపారులకు దళారులకు లబ్ధి చేకూర్చిన మిర్చి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్.. త్రిపురాంతకం మండలంలోని 24 గ్రామ పంచాయతీ పరిధిలో గల సాగర్ కాలువ ఆయకట్టు పరిధిలో సాగుచేసిన మిరప సాగుకు రైతుకు ఆరుగాలం కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకొని పని చేయ డంతో పాటు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి దిగుబడి రాక వచ్చిన పైరు ఎరుపు కాయలకు గిట్టుబాటు ధర లేక దిక్కుతోచని స్థితిలో మండల రైతులు వాపోతు న్నారు. పండిన మిరపకాయలను కోసేందుకు ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున ఏ రోజుకి ఆ రోజు డబ్బులు ఇస్తూ కూలీలను ఇంటి నుండి పొలానికి ట్రాక్టర్లలో. మినీ వ్యాన్లలో తరలించి మిరపకాయలు కోసి ఎండబెట్టిన తర్వాత తెల్ల కాయలు ఎర్రటికాయలను గ్రేడ్ చేసేందుకు 200 రూపాయలు ఇచ్చి గ్రేడ్ చేస్తే ఎర్రటి మిరపకాయలను క్వింటాల్ 12000 లేదా 13000 వేల రూపాయలు మాత్రమే ధర పలకడంతో కాయలు కోసిన కూలీలకు ఇచ్చిన డబ్బులు కూడా రావడంలేదని దీంతో బ్యాంకుల్లో తెచ్చిన అప్పులు కట్టలేక ఎరువులు పురుగు మందులు షాపులలో తెచ్చిన అప్పులు చెల్లించలేక ఎవరికీ చెప్పుకోలేని దినమైన స్థితిలో మిర్చి రైతులు వాపోతున్నారు ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా దళారులు ఇష్టం వచ్చిన రేటుకే కొనే విధంగా



గుంటూరు మిర్చి యార్డులో కొనుగోలుదారులు దళారులు వారి ఇష్టం వచ్చిన విధంగా ధరలు నిర్ణయించడంతో రైతులు ఎవరికీ చెప్పుకోలేక ఆవేదన చెందుతున్నారు మార్కెట్లో తయారవుతున్న తయారుదారు నిర్ణయించిన ధరకు అమ్ముకునే విధంగా ప్రభుత్వం అనుమతి ఉంది రైతు పండించిన ఏ పంటకు కూడా రైతు నిర్ణయించే ధరకు ఏ ఫ్యాక్టరీ వారు ఏ టోకు వ్యాపారస్తులు రైతులు నిర్ణయించిన ధరకు పంటలను కొనుగోలు చేయకపోవడం ఎంతో విచారకరమని మండల రైతులు విమర్శిస్తున్నారు. దేశానికి రైతే వెన్నెముక అని అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే చెప్పడమే తప్ప రైతుకు ఉపయోగపడే విధంగా ధరల విషయంలో ప్రభుత్వం తగిన చొరవ చూపడం లేదని మండల ప్రజలు రైతులు రైతు కూలీలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఎక్కడ తిరిగి వచ్చిన ఏ అధికారైన ఏ కూలివాడైన రైతు పండించిన పంట నుండి అన్ని రకాల ఆహార పదార్థాలను తింటున్నారే తప్ప రైతుకు న్యాయం చేయాలన్న ఆలోచన ఏ నాయకుడికి అధికారికి లేకపోవడం ఎంతో విచారకరమని మండల ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి ఈ ప్రాంత జిల్లా నాయకులు రైతులకు మేలు చేసే విధంగా జిల్లా స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించి రైతు పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధర కల్పించి రైతును బ్రతికిస్తే దేశ ప్రజలందరినీ రైతు బ్రతికిస్తాడని మండల రైతులు ప్రభుత్వానికి నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ విషయంలో అధికారంలో ఉన్న నాయకులు మంత్రులు ప్రభుత్వ అధికారులు ఎలాంటి చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే మరి.